# తేనెల తేటల మాటలతో

తేనెల తేటల మాటలతో మన దేశ మాతనే కొలిచెదమా .......2
భావం భాగ్యం కూర్చుకొని ఇక జీవన యానం చేయుదమా // తేనెల //

సాగర మేఘల చుట్టుకొని సుర గంగ చీరగా మలచుకొని .....2
గీతా గానం పాడుకొని, ...........2
మన దేవికి ఇవ్వాలి హారతులు // తేనెల //

గాంగ జటాధర భావనతో హిమశైల శిఖరమే నిలబడగా ...........2
గల గల పారే నదులన్నీ ......2
ఒక బృందగానమే చేస్తుంటే // తేనెల //

ఎందరు వీరుల త్యాగఫలం మన నేటి స్వేచ్ఛకే మూలబలం........2
వారందరినీ తలచుకొని ........2
మన మానస వీధిని నిలుపుకొని // తేనెల //